క్లుప్తంగా

ఏఈవోల బదిలీ

రాజంపేట: మండలంలోని వివిధ క్లస్టర్లలో పని చేస్తున్న వ్యవసాయ విస్తర్ణ అధికారులు బదిలీ అయినట్లు జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్య లక్ష్మి సోమవారం తెలిపారు. కొండాపూర్‌లో ఏఈవోగా పనిచేస్తున్న మౌనిక రామేశ్వరిపల్లికి బదిలీ కాగా ఆమె స్థానంలో తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లిలో విధులు నిర్వహిస్తున్న శంకరగారి రజిత కొండాపూర్‌కు బదిలీపై వచ్చారు. ఆర్గొండలో పనిచేస్తున్న ఏఈవో శిల్ప రాజంపేటకు రాగా ఆర్గొండకు రజిత యథావిధిగా తన రెగ్యులర్ పోస్టు అయిన ఆర్గొండకు బదిలీలో భాగంగా వచ్చారు. శిల్ప, రజితలు ఇదివరకు డిప్యూటేషన్‌పై ఇతర గ్రామాలలో విధులు నిర్వహించారు. తలమడ్ల ఏఈవోగా పనిచేసిన మన్యూష అంబర్‌పేటకు బదిలీ కాగా ఆమె స్థానంలో శాబ్దిపూర్‌లో ఏఈవోగా విధులు నిర్వహిస్తున ఉప్పరి బాలకిషన్ బదిలీపై తలమడ్లకు బదిలీపై వచ్చారు.

సదాశివనగర్‌కు ముగ్గురు ఏఈవోలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని ఉత్తునూర్, అడ్లూర్ ఎల్లారెడ్డి, లింగంపల్లి క్లస్టర్‌లలో ముగ్గురు ఏఈవోలు నియమితులైనట్లు ఏవో ప్రజాపతి తెలిపారు. ఈ క్లస్టర్‌లలో ఏఈవోలుగా పని చేసిన శిరీష, శ్రీనివాస్ రెడ్డి, హారికలు బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో సీహెచ్ ప్రణీత, కల్యాణి, గాయత్రిలు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

అసైన్డ్ భూములకూ రుణాలు ఇవ్వాలి



నిజాంసాగర్(జుక్కల్): ధరణి పట్టా పాసు బుక్కులు ఉన్న రైతులకు సహకార బ్యాంకుల్లో పంట రుణాలు ఇవ్వాలని ఆలిండియా అంబేడ్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు గైని విఠల్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నర్సింగ్‌రావ్‌పల్లి గ్రామంలో స్థానిక రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. దళితులు, గిరిజనులకు ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఉంటాయన్నారు. అసైన్డ్ భూములకు పంట రుణాలు ఇవ్వకపోవడం దళితులు, గిరిజనుల పొట్టగొట్టినట్లు అవుతుందన్నారు. సహకార బ్యాంకుల్లో పంట రుణాలు ఇవ్వకుంటే దళితులు పక్షాన పోరాటం చేస్తామని చెప్పారు.

భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో భవన నిర్మాణ కార్మికులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి శాఖ ఆధ్వర్యంలో వీరికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ..కార్మికులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించాలని,పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైతులకు రుణాల అందజేత



రాజంపేట: ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ప్రభుత్వం అందించిన రుణమాఫీ లబ్ధిదారులకు సోమవారం నూతన రుణాలను అందజేసినట్లు సొసైటీ చైర్మన్ కంది శివరాములు తెలిపారు. 196 మంది రైతులకు రూ. కోటి 18 లక్షల 71 వేలు, నూతన సభ్యులు 34 మంది రూ.16 లక్షల 41 వేలను అందజేసినట్లు ఆయన పేర్కొనారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బాణాల మల్లారెడ్డి, తోట మధుకర్, బండారి చిన్న సాయిలు, పులి రాజవ్వ, బానోత్ రెడ్డి, దర్శనం సాయిలు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. హైదరాబాద్‌లో న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీద్, గోపాల్‌రావు, సాయిబాబా, పండరి తదితరులున్నారు.



కలెక్టర్‌కు రాఖీలు కడుతున్న బ్రహ్మకుమారీలు



కామారెడ్డి ఎమ్మెల్యే కేవీఆర్‌కు ..



మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు రాఖీలు కడుతున్న సోదరీమణులు



జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుకు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క



రాఖీ కడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

ఘనంగా రక్షా బంధన్

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరులకు రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఆశీర్వదించారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. కట్నకానుకలు అందజేశారు. అలాగే రాఖీ పౌర్ణమి సందర్భంగా పలు మండలాలు, గ్రామాల్లో పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహించారు. యజ్ఞోపవీతం ధరించారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు రాఖీలు కట్టారు. – సాక్షి నెట్‌వర్క్



టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్



ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రాఖీ కడుతున్న అక్క సత్యవతి



భాస్కర్‌రెడ్డికి రాఖీ కడుతున్న అక్క



లింగంపేట కస్తూర్బా బాలికల పాఠశాలలో..



ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుకు రాఖీ కడుతున్న సోదరి లక్ష్మి



దోమకొండ గురుకుల బాలికల పాఠశాలలో ఎస్సై, ఏఎస్సైకి రాఖీలు కడుతున్న బాలికలు



మద్నూర్‌లో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క



పెద్దకొడప్‌గల్ గ్రామంలో ..



మహమ్మద్ నగర్‌లో ..



కామారెడ్డి పోలీసుస్టేషన్‌లో రాఖీలు కడుతున్న మహిళా సిబ్బంది



కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డికి రాఖీలు కడుతున్న వీహెచ్‌పీ నేతలు



నాగిరెడ్డిపేట: ఒకరికొకరు రాఖీలను కట్టుకుంటున్న విద్యార్థినులు



ఎల్లారెడ్డిలో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు



తాడ్వాయిలో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు



సదాశివనగర్‌లో యజ్ఞోపవీతం ధరిస్తున్న పద్మశాలీలు



భిక్కనూరు పద్మశాలి సంఘంలో ..



తాడ్వాయిలో పూజలు

'పద్మశాలీలకు అండగా ఉంటా'

బాన్సువాడ రూరల్: మండల కేంద్రంలోని భక్త మార్కండేయ మందిరంలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ పండుగ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై మాట్లాడారు. జంజరాలు వేసుకుని రాఖీ కట్టుకునే కార్యక్రమానికి ప్రతిఏటా ఆహ్వానించడం సంతోషకరమని అన్నారు. పద్మశాలీలకు, ప్రజలకు అండదండగా ఉంటూ సేవ చేస్తానన్నారు. పద్మశాలి కల్యాణ మండపం నిర్మాణానికి విడతల వారీగా రూ.60లక్షలు మంజూరు చేశానని, నిధులు సరిపోకుంటే మరిన్ని నిధులు మంజూరు చేస్తానన్నారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

ఘనంగా భద్రావతి భావనారుషి కల్యాణం



దోమకొండలో శివుడి కుంభాభిషేకానికి నీటిని తీసుకువస్తున్న యువతీ యువకులు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

- పాల్గొన్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

దోమకొండ: మండల కేంద్రంలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాకుంభాభిషేకం, యజ్ఞం నిర్వహించారు. మార్కండేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం యువతీ యువకులు గ్రామ కుడి చెరువు నుంచి మేళ తాళాల మధ్య నీటిని తీసుకువచ్చి శివుడికి మహా కుంభాభిషేం చేశారు. అనంతరం భద్రావతి భావనారుషిల కల్యాణం నిర్వహించారు. యజ్ఞం నిర్వహించి పుర్ణాహుతి జరిపారు. అనంతరం జంజాలను మార్చుకున్నారు. గణపతి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణ కార్యక్రమాలు జరిగాయి. మార్కండేయ ఆలయంలో జరిగిన ఉత్సవాలకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు ఆలయకమిటి సభ్యులు వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి యేటా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధి తన వంతుగా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ తరపున సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మ్యాక నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొమ్మెర గంగాధర్, కోశాధికారి అందే గణేష్, మాజీ అధ్యక్షుడు ఐరేని నర్సయ్య, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్థానికంగా ఉండని అధికారులు

- ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని వైనం
- పరిష్కారానికి నోచుకోని సమస్యలు
- కార్యాలయాల వద్ద ప్రజల ఎదురుచూపులు



బిచ్కుంద(జుక్కల్): అధికారులు విధులు నిర్వహిస్తున్న చోటనే స్థానికంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికి అధికారులు అవేమీ పట్టించుకోవడం లేదు. బిచ్కుంద మండలంలో సుమారు 15 శాఖల అధికారులు కొందరు నిజామాబాద్, బోధన్, కామారెడ్డి, హైదరాబాద్, ఇతర దూర ప్రాంతాల నుంచి అప్ అండ్ డౌన్ డ్యూటీలు చేస్తున్నారు. సమయపాలన పాటించరు.. చిక్కరు దొరకరు.. ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. వీరి రాకకోసం ప్రజలు కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. వ్యవసాయ శాఖ ఏడీఏ, ఏవో కామారెడ్డి నుంచి వస్తారు. తహసీల్దార్ నిజామాబాద్, డీటీ, ఆర్ఐ బాన్సువాడ, ఎంఈవో, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య శాఖ అధికారులు, నిజామాబాద్, బోధన్, బాన్సువాడ నుంచి వస్తారు. ఎంపీడీవో, ఎంపీవో, ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, సబ్‌రిజిస్టార్ శాఖల అధికారులు నిజామాబాద్, బోధన్, బాన్సువాడ నుంచి ఉపాధి హామీ, ఐకేపీ, బిచ్కుంద మేజర్ జీపీ కార్యదర్శి, హాస్టల్ వార్డెన్లు, ఎక్సైజ్, ఆయా శాఖల అధికారులు ఎల్లారెడ్డి, బాన్సువాడ, హైదరాబాద్ నుంచి వస్తారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు డివిజన్ కార్యాలయాల నుంచి విధులు నిర్వహిస్తున్నారు.

పోలీసు శాఖ మినహా..

పోలీస్ అధికారులు సీఐ, ఎస్సై మినహా స్థానికంగా ఏ అధికారులూ అందుబాటులో ఉండడం లేదు. అధికారులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదు. మండల కేంద్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగికి ఇంటి అద్దె అలవెన్సు జిల్లా కేంద్రంలో 17 శాతం, మున్సిపాలిటీ ప్రాంతాలలో 13 శాతం, మండల గ్రామీణ ప్రాంతాలలో 11 శాతం అలవెన్సు అందజేస్తుంది. ఉద్యోగులు స్థానికంగా ఉంటే ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలు, సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

నేటి మండల బంద్‌కు సహకరించాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ 20న స్వచ్ఛందంగా సదాశివనగర్ బంద్ నిర్వహించనున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. పార్టీలకతీతంగా బంద్‌కు సహకరించాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన



మద్నూర్(జుక్కల్): డోంగ్లీ మండల కేంద్రంలో సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణిమ సందర్భంగా ఖత్‌గావ్ పీఠాధిపతి మల్లికార్జున్ అప్పస్వామి చేతుల మీదుగా వేదమంత్రోచ్ఛరణతో హనుమాన్ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో భజనలు చేస్తు హనుమాన్ విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శివాలయాలలో ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని శివాలయాలలో భక్తులు సోమవారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శ్రావణ సోమవారం సందర్భంగా పట్టణంలోని నీలకంఠేశ్వరాలయం, రాజరాజేశ్వరాలయం, సోమయాజుల శివాలయం, వెల్లుట్లపేట శివారులోని చెనంగి రాజరాజేశ్వరాలయాలలో ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు.

భక్తి శ్రద్ధలతో శ్రీనవ దుర్గ వ్రతం

కామారెడ్డి అర్బన్: స్థానిక తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీశారదామాత ఆదిశంకర ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీనవదుర్గా వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. చీల శ్రీనివాస్-రచన దంపతులు అన్నదానం చేశారు. అర్చకులు సతీష్‌పాండే, ఆలయ కమిటీ అధ్యక్షుడు కే.మహిపాల్‌రెడ్డి, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



తాడ్వాయిలో లూయిస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు



నిజాంసాగర్‌లో ..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో సోమవారం ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫొటోగ్రాఫర్లు కృష్ణచైతన్య గౌడ్, సిద్ధిరాములు, సునీల్, శ్రీకాంత్, ప్రభాకర్, బాలగంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఫొటో, వీడియోగ్రఫీ సంఘం అధ్యక్షుడు పోచాగౌడ్, కోశాధికారి కృష్ణ, సుదర్శన్‌గౌడ్, యాదగౌడ్, రాజు ఉన్నారు.

22న సబ్‌స్టేషన్‌కు భూమిపూజ

నిజాంసాగర్(జుక్కల్): ఈ నెల 22న మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్ రెడ్డి తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చేతుల మీదుగా భూమిపూజ, శంకుస్థాపన చేయనున్నామన్నారు.

అర్హులందరికి రుణమాఫీ వర్తింపజేయాలి



రామారెడ్డి: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నేత నారెడ్డి దశరథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పోసానిపేటలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీని అందించాలని డిమాండ్ చేశారు. వడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీలో 1,360 మంది రైతులు రుణమాఫీకి అర్హత ఉంటే 540 మందికి రుణమాఫీ వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా, మండల స్థాయి నాయకులు గ్రామాల్లో మాఫీ కానీ రైతుల పక్షాన ఉండాల్సింది పోయి అధికార పార్టీకి వత్తాసుగా మాట్లాడుతురన్నారు. గ్రామ రైతు బంధు మాజీ అధ్యక్షుడు సీహెచ్ తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ సుతారి నరేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు టంకరి రవి, తదితరులు పాల్గొన్నారు.